بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 01.04.2022 (Telugu)**

# పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు, చరిత్ర పుస్తకములు, అహ్మదియ్య ఖలీఫాల ఆదేశముల ఆధారంగా ఇస్లాంను వీడిన మార్గభ్రష్టుని శిక్ష హత్య కాదని నిరూపించబడెను

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 01.04.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీకలహూ వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహూ వ రసూలుహూ. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి. హజ్రత్ అబూబక్ర్ (రజి) కాలపు కుట్రల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకము 'సిర్రుల్ ఖిలాఫ'లో ఇట్లు తెలిపిరి. ఇబ్నె ఖల్దూన్, ఇబ్నె అసీర్ ఇట్లు వ్రాసిరి. బనూ తై, బనూ అసద్ తులైహ, బనూ ఘత్ఫాన్, బనూ హవాజిన్, బనూ సలీమ్ తెగలతో పాటు అరబ్ ప్రముఖులు, సాధారణ ప్రజలు మార్గభ్రష్టులై, జకాత్ చెల్లించడం నిలిపి వేసిరి. తమ సందేశహరుడు సల్లం పరమపదించినందున, తమ అల్ప సంఖ్య, శత్రువుల అధిక సంఖ్య వలన ముస్లిముల పరిస్థితి వర్షము కురుస్తున్న రాత్రి గొర్రెలు, మేకల పరిస్థితి వలె మారిపోయెను. అనగా భయముతో ఒక చోట గుమికూడిరి. ఇప్పుడు ఉసామా సైన్యమును తమ నుండి దూరము చేసుకోకండని ప్రజలు హజ్రత్ అబూబక్ర్ (రజి)కు తెలిపిరి. కాని హజ్రత్ అబూబక్ర్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న నిర్ణయమును నేను రద్దు చేయలేనని బదులిచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత అల్లాహ్ తఆలా అబూబక్ర్ (రజి) ద్వారా మాకు సహకరించనిచో మేము నాశనమైపోయేవారమే. వారు మమ్ములందరిని ఈ విషయములో ఏకాభిప్రాయానికి తీసుకొని వచ్చిరి. అనగా మేము జకాత్ వసూలు చేయుటకు యుద్ధము చేయుదుము. తుది శ్వాస వరకు అల్లాహ్ తఆలాను ఆరాధింతుము.

అరబ్ మొత్తం మార్గభ్రష్టులై జకాత్ చెల్లించుటకు నిరాకరించిన తర్వాత హజ్రత్ అబూబక్ర్ (రజి) వారిపై యుద్ధము చేసిరి. జీవిత చరిత్ర పుస్తకములలో వీరందరి కొరకు మార్గభ్రష్టులు అనే పదము వాడబడెను. కావున మార్గభ్రష్టుని శిక్ష హత్య అని చరిత్రకారులు, విద్యావంతులు పొరపాటుకు గురైరి. వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ గాని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని మార్గభ్రష్టుని శిక్ష హత్య అని సూచించలేదు, శిక్ష విధించ లేదు. దీని గురించి కొన్ని సూక్తులు ఇట్లు గలవు.

وَمَنۡ یَّرۡتَدِدۡ مِنۡکُمۡ عَنۡ دِیۡنِہٖ فَیَمُتۡ وَہُوَ کَافِرٌ فَاُولٰٓئِکَ حَبِطَتۡ اَعۡمَالُہُمۡ فِی الدُّنۡیَا وَالۡاٰخِرَۃِ ۚ

وَاُولٰٓئِکَ اَصۡحٰبُ النَّارِ ۚ ہُمۡ فِیۡہَا خٰلِدُوۡنَ

(అల్ బఖరహ్:218) అనగా 'మీలో ఎవ్వడేనియు తిరోగతుడై తన విశ్వాసమును వదులుకొని అవిశ్వాసుని గా మరణించునో అతని ప్రయత్నములన్ని యు ఇహలోకము నందును పరలోకము నందును నిష్ఫలమగును. వీరు నరకాగ్ని లో పడుదురు. అదే వారికి స్థిర నివాసము.' దీని ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా మార్గభ్రష్టుని శిక్ష హత్య కాదు. మార్గభ్రష్టునికి మరణ శిక్ష విధించవలసి వున్నచో ఇటువంటి మార్గభ్రష్టుడు తుదకు అవిశ్వాస స్థితిలో మరణించునని ప్రస్తావించబడేది కాదు.

إِنَّ الَّذِينَ آمَنُوا ثُمَّ كَفَرُوا ثُمَّ آمَنُوا ثُمَّ كَفَرُوا ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّمْ يَكُنِ اللَّهُ
لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ سَبِيلًا

(అన్నిసా: 138) అనగా 'ముందు విశ్వసించి, తర్వాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి మరల విశ్వాసరహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొందించుకొను వారిని అల్లాహ్ ఎన్నడును క్షమింపడు. వారికి (సరియైన) మార్గమును చూపింపడు.'

ఇలా ఎంతో స్పష్టంగా మార్గభ్రష్టునికి మరణ శిక్ష విధించబడలేదని తెలుపబడెను. దీని వివరములు మన లిటరేచర్‌లో వున్నాయి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె (రహ్మ) తర్జుతుల్ ఖుర్ఆన్‌లో ఇట్లు తెలిపారు. ఎవరైనా మార్గభ్రష్టుడైన తర్వాత విశ్వసించినచో, మరల మార్గభ్రష్టుడై, మరల విశ్వసించినచో అతని గురించి తీర్పు అల్లాహ్ తఆలా వెల్లడించును. అవిశ్వాస స్థితిలో మరణించినచో నిశ్చయముగా అతడు నరకాగ్ని అగును. మార్గభ్రష్టుని శిక్ష హత్య అయినచో అతడు పదే పదే విశ్వసించి, నిరాకరించే అవకాశము లభించేది కానే కాదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మతములో నిర్బంధము లేదని అల్లాహ్ తఆలా అట్లు తెలిపెను.

لَا إِكْرَاهَ فِي الدِّينِ ۖ قَد تَّبَيَّنَ الرُّشْدُ مِنَ الْغَيِّ ۚ فَمَن يَكْفُرْ بِالطَّاغُوتِ وَيُؤْمِن
بِاللَّهِ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقَىٰ لَا انفِصَامَ لَهَا ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ

(అల్ బఖరహ్:257) అనగా మతములో నిర్బంధము ఉండ కూడదు. వాస్తవానికి సన్మార్గము నుండి దుర్మార్గము సుస్పష్టం చేయబడినది. దుర్నీతుల మాటలకు లోబడనివాడు, అల్లాహ్ యందు విశ్వాసమున్న వాడు నిశ్చయముగా వీడని గట్టి పట్టునే పట్టుకున్న వాడు. అల్లాహ్ సర్వ శ్రవణ సమర్థుడు. సర్వజ్ఞుడు.

ఇంకా పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే దాంబికుల ప్రస్తావన గలదు. ఎలాంటి దాంబికుని కొరకు కూడ ఎటువంటి శిక్ష ప్రస్తావన లేదు. ఒక దాంబికుణ్ణి ఎన్నడు దాంబికము వలన శిక్షించ లేదని ఇస్లాం చరిత్ర సాక్ష్యముగా గలదు. దాంబికుల గురించి ప్రస్తావిస్తు పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు తెలిపెను.

قُلْ أَنفِقُوا طَوْعًا أَوْ كَرْهًا لَّن يُتَقَبَّلَ مِنكُمْ ۖ إِنَّكُمْ كُنتُمْ قَوْمًا فَاسِقِينَ
وَمَا مَنَعَهُمْ أَن تُقْبَلَ مِنْهُمْ نَفَقَاتُهُمْ إِلَّا أَنَّهُمْ كَفَرُوا بِاللَّهِ وَبِرَسُولِهِ وَلَا
يَأْتُونَ الصَّلَاةَ إِلَّا وَهُمْ كُسَالَىٰ وَلَا يُنفِقُونَ إِلَّا وَهُمْ كَارِهُونَ

(అత్తౌబహ్:53-54) అనగా "మీరు విధేయతను తిరస్కరించు జాతి వారు. సంతోషముతో గాని సంతోష

ము లేక గాని ఖర్చు చేసినను మీ (దానము) ఏ రూపములో స్వీకరించబడదు". అనుము. అల్లాహ్ అతని ప్రవక్తను నిరాకరించడమే కాక వారు ప్రార్థనలు (నమాజ్) సోమరులుగా చేయుచుండిరి. అల్లాహ్ మార్గములో అయిష్టముగా ఖర్చు చేయు చుండిరి. అయినను వారి దానములను స్వీకరించుటకు ఆపినదెవరు?

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఏ పవిత్రమైన మహాత్మునిపై పవిత్ర ఖుర్ఆన్ అవతరించెచో వారి గురించి 'కాన ఖులుకుహుల్ ఖుర్ఆన్' అని వచ్చెను. అనగా వారి సద్గుణములు పూర్తిగా ఖుర్ఆన్ ప్రకారముండెను. ఆ పవిత్రమైన మహాత్ముడు ఈ విషయము గురించి ఇట్లు సూచించిరి.

సహీ బుఖారిలో ఇట్లు గలదు. హ్జ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ఒక గ్రామీణుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇస్లాం స్వీకరించి బైఅత్ చేసెను. మరుసటి రోజు ఆ గ్రామీణునికి మదీనాలో జ్వరము వచ్చినది. కావున అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నా బైఅత్ నాకు తిరిగి ఇచ్చి వేయండని అనెను. అతడు రెండవ సారి, మూడవ సారి కూడ వారి సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. కాని వారు సల్లం మూడు సార్లు కూడ నిరాకరించిరి. అనంతరం ఆ గ్రామీణుడు మదీనాను విడిచి వెళ్లిపోయెను. ఆ వ్యక్తి పదే పదే హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రావడంతో మార్గభ్రష్టుని శిక్ష హత్య కాదని రుజువగుతుంది. మరణ శిక్ష నిజమైనచో అతడు పదే పదే వారి సల్లం వద్దకు వచ్చినను ఇస్లాంలో మార్గభ్రష్టుని శిక్ష హత్య అయినందున నువ్వు ఇస్లాం వీడినచో హత్యకు గురవుతావని అతనికెందుకు చెప్పలేదు. కనుక ఆ వ్యక్తి పదే పదే హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రావడం, పోవడం, వారు సల్లం కూడ ఈ మార్గభ్రష్టత్వము వలన నీకు మరణ శిక్ష లభించునని చెప్పకపోవడం, అతనిని హత్య చేయాలని అనుచరులకు కూడ వారు సల్లం సూచించకపోవడం, తుదకు అతడు ఎలాంటి నిర్బంధము లేకుండా మదీనాను విడిచి వెళ్లిపోవడం అనే అంశములన్ని ఇస్లాంలో శాసపన పరంగా మార్గభ్రష్టుని శిక్ష మరణ శిక్ష కాదని స్పష్టంగా నిరూపిసిస్తున్నాయి. అతడు వెళ్లిపోవడంతో హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రకంగా ఆనందము వ్యక్తపరచడం, మదీనా ఒక బట్టి లాంటిది, అది మురికిని పవిత్రత నుండి విడదీస్తుందని చెప్పడం ఇస్లాంలో ఒకరిని బలవంతంగా వుంచడం అనే సూత్రమునకు వారు వ్యతిరేకమని తెలుస్తుంది.

రెండవ సాక్ష్యము ఇందుకు హుదైబియ్ శాంతి ఒప్పందములోని ద్వితీయ నిబంధన. దాని ప్రకారము ముస్లిములలోని ఎవరైనా ఇస్లాంను వీడి అన్యారాధకుల వద్దకు చేరుకున్నచో అన్యారాధకులు అతణ్ణి తిరిగి పంపవలసిన అసవరం లేదు. ఇస్లాం శాసనము ప్రకారము ఇస్లాంలో మార్గభ్రష్టుని శిక్ష హత్య అయినచో శాసన సూత్రముల సమస్య తెలిత్తినందుకు వారు సల్లం ఎన్నడు అన్యారాధకుల ఈ నిబంధనను అంగీకరించేవారు కాదు. ఇంకా అనేక సంఘటనలతో మహా ప్రవక్త హ్జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఇస్లాంను విడిచి పెట్టిన వారిని యుద్ధ నేరాలకు, తిరుగుబాటు దుష్కృత్యలకు పాల్పడని యెడల కేవలం మార్గభ్రష్టత్వము వలన హత్య చేయలేదని స్పష్టంగా రుజువు అగుతుంది.

ఈ పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు, ఉపదేశముల ఆధారంగా మార్గభ్రష్టుని శిక్ష హత్య కాదని నిరూపితమైనది. కావున మార్గభ్రష్టుని శిక్ష హత్య కానప్పుడు ఇటువంటి మార్గభ్రష్టులను హత్య చేయాలని హ్జ్రత్ అబూబక్ర్ (రజి) ఎందుకు ఆదేశించారు? అనే ప్రశ్న ఇచట ఉత్పన్నమగును.

వాస్తవమేమనగా వారి (రజి) కాలములో మార్గభ్రష్టులు కేవలం ఇస్లాంను వీడడమే కాక

భయంకరమైన సంకల్పములతో కూడిన తిరుగుబాటుదారులుగా ప్రజలు మారిరి. వారు మదీనా ప్రభుత్వము పై దాడి చేసి ముస్లిములను కిరాతకంగా హత్య చేయుటకు ప్రణాళికలు రచించడమే కాక వివిధ ప్రాంతములలో ముస్లిములను బంధించి అతి క్రూరంగా హత్య చేశారు. ఫలితముగా యుద్ధమునకు పాల్పడుతున్న ఈ మార్గభ్రష్టులతో ఆత్మ రక్షణ, ప్రతీకార చర్యలలో భాగంగానే యుద్ధము చేయబడెను. వారు ఘోరమైన నేరాలకు పాల్పడినందుకు وَجَزٰٓؤُا سَيِّئَةٍ سَيِّئَةٌ مِّثْلُهَا (అష్షూరా:41) అనగా 'దుష్కార్య ప్రతిఫలము అంతే దుష్కార్యము.' ప్రకారము వారిని శిక్షించుటకు, హత్య చేయుటకు ఇటువంటి ఆదేశములు ఇవ్వబడెను.

అల్లామా తబ్రి ఇట్లు వ్రాసిరి. దాడి చేస్తున్న తెగలను హజ్రత్ అబూబక్ర్ (రజి) ఓడించినప్పుడు బనూ జుబ్యాన్, అబస్ తెగలు తమ తెగలలో నివాసముంటు ఇస్లాపై స్థిరంగా వున్న ముస్లిములను కిరాతకంగా హింసించి హత్య చేసెను. వారి తర్వాత ఇతర తెగలు సైతం తమలో వుంటు ఇస్లాపై స్థిరంగా వున్న ముస్లిములను హత్య చేసెను.

సహీ బుఖారి విశ్లేషకులు అయిన అల్లామా ఐనీ ఇట్లు వ్రాసిరి. ఖ్డ బలముతో జకాత్‌ను ఆపుతు ముస్లిం సమాజమునకు విరుద్ధంగా యుద్ధము చేసినందున జకాత్ తిరస్కృతులతో హజ్రత్ అబూబక్ర్ (రజి) యుద్ధము చేసిరి.

మిగతా విషయములు ఇన్ షాఅల్లాహ్ తర్వాత ప్రస్తావించబడునని హుజూరె అన్వర్ తెలిపిరి.

హుజూరె అన్వర్ చివరలో గౌ॥ ముహమ్మద్ బషీర్ షాద్ గారు రిటైర్డ్ మురబ్బి సిల్సిలహ్ ప్రస్తుత నివాసము అమెరికా, గౌ॥ రానా ముహమ్మద్ సిద్దీఖ్ గారు సియాల్కోట్, గౌ॥ మహ్మూద్ అహ్మద్ ఖ్వాజా గారు ఇస్లామాబాద్ గారల సద్గుణములు, జమాఅత్ సేవలను వివరంగా ప్రస్తావించిన తర్వాత జుమా నమాజ్ తర్వాత వీరందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్లిల్హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్కురుల్లాహ యజ్కురుకుం వద్వూహు యస్తజిబ్లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| .................................................. | .................................................. |
| .................................................. | .................................................. |
| .................................................. | .................................................. |
| .................................................. | .................................................. |